ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 18.08.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 'వోకల్ ఫర్ లోకల్' నినాదంతో దేశంలో తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలను కోరారు.

2. NDA ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సి.పి. రాధాకృష్ణన్ ను ఖరారు చేసినట్లు కేంద్ర మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా వెల్లడించారు.

3. ఎన్నికల సంఘానికి అన్ని రాజకీయ పార్టీలు సమానమేనని , పార్టీల విషయమై ఎలాంటి వివక్ష ఉండదనీ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తెలిపారు.

4. గోవా, మహారాష్ట్ర, గుజరాత్ లలో రాబోయే 7 రోజుల్లో భారీ నుంతి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

**DAY PM DELHI PROJECTS**

'వోకల్ ఫర్ లోకల్ ' అనే నినాదంతో దేశంలో తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలను కోరారు. నిన్న న్యూఢిల్లీలో దాదాపు 11 వేల కోట్ల రూపాయల విలువైన రెండు ప్రధాన జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం నరేంద్ర మోదీ మాట్లాడుతూ...

Byte **PM MODI**

తమ ప్రభుత్వానికి సంస్కరణ అంటే సుపరిపాలన , విస్తరణ అని పేర్కొన్నారు. తదుపరి తరం GST సంస్కరణలు దేశవ్యాప్తంగా పౌరులకు రెట్టింపు ప్రయోజనాలను తీసుకురావాలని ప్రధానమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

**FUR. REV. NDA VP CANDIDATE**

రాబోయే ఉప రాష్ట్రపతి ఎన్నికకు NDA అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సి.పి. రాధాకృష్ణన్ ను ఖరారు చేసినట్లు కేంద్ర మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా వెల్లడించారు. నిన్న న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన బిజెపి పార్లమెంటరీ బోర్డు సమావేశానంతరం మంత్రి ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ నిర్ణయానికి NDA సభ్యులంతా మద్దతు తెలిపారని మంత్రి పేర్కొన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నిక ఏకాభిప్రాయంతో జరిగేలా , బిజెపి అన్ని పార్టీలతో సమన్వయం చేసుకునేందుకు ప్రయత్నిస్తోందని మంత్రి అన్నారు.

**Byte** ... జగత్ ప్రకాశ్ నడ్డా

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , హోంమంత్రి అమిత్ షా , రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో పాటు ఇతర పార్లమెంటరీ బోర్డు సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

**NSD**

**PM-VP CANDIDATE**

కాగా, ప్రధానమంత్రి నరేంద్రమోదీ NDA నిర్ణయాన్ని స్వాగతించారు. సి. పి రాధాకృష్ణన్ తన సుదీర్ఘ ప్రజా జీవితంలో అంకితభావం , నిరాడంబరత, మేధస్సుతో తన ప్రత్యేకతను చాటుకున్నారని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ వేదికగా పేర్కొన్నారు. రాధాకృష్ణన్ వివిధ పదవులలో కొనసాగుతూ , ఎల్లప్పుడూ సమాజ సేవ , అణగారిన వర్గాల ఉన్నతికై పాటుపడ్డారని, తమిళనాడులో విస్తృతంగా పని చేసి, ఎంపీగా, గవర్నర్‌గా ఎంతో అనుభవాన్ని కలిగి ఉన్నారని ప్రధానమంత్రి పేర్కొన్నారు. శాసన , రాజ్యాంగ విషయాలపై ఆయనకు అపారమైన జ్ఞానం ఉందని , రాధాకృష్ణన్ స్ఫూర్తిదాయకమైన ఉప రాష్ట్రపతి అవుతారని

ప్రధానమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.  మరోవైపు, NDA ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా నామినేట్ అయినందుకు రాధాకృష్ణన్‌ను  కేంద్ర  సమాచార,  ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అభినందించారు.

**NSD**

**PRADHAN-IIT DELHI**

2047 నాటికి సమృద్ధి భారత్ లక్ష్య సాధనలో భాగంగా విద్యార్థులు స్వయం  సమృద్ధి సాధించాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పిలుపునిచ్చారు. ఐఐటి ఢిల్లీ ప్రాంగణంలో నిన్న విద్యార్థులు , అధ్యాపకులతో మంత్రి సంభాషించారు. జాతీయ ప్రాధాన్యతలను ముందుకు తీసుకెళ్లేందుకు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరముందని మంత్రి పేర్కొన్నారు. సంభాషణలో భాగంగా , విద్యార్థులను వారి కలలు , ఆకాంక్షలు, పరిశోధనా రంగాలు , సాంకేతిక సవాళ్లు , అవకాశాలపై వారి దృక్పథాలను  ప్రధాన్ అడిగి తెలుసుకున్నారు.

**బైట్ ... ధర్మేంద్ర ప్రధాన్**

**NSD**

**బ్రేక్**

**EC BRIEFING**

ఎన్నికల సంఘానికి అన్ని రాజకీయ పార్టీలు సమానమేనని , పార్టీల విషయమై ఎలాంటి వివక్ష ఉండదనీ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తెలిపారు.  నిన్న న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో  మాట్లాడుతూ జ్ఞానేష్ కుమార్... ఎన్నికల సంఘం తన రాజ్యాంగ విధి నుండి ఎప్పటికీ వెనక్కి తగ్గదని  అన్నారు. కొంతమంది డబుల్ ఓటింగ్ అని ఆరోపిస్తున్నారని , కానీ రుజువు అడిగితే సమాధానమివ్వ డం లేదని తెలిపారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలకు ఎన్నికల సంఘం గానీ, ఏ ఓటరు గానీ భయపడరని ఆయన స్పష్టం చేశారు.

**Byte … జ్ఞానేష్ కుమార్**

NSD

**PIYUSH GOYAL**

దేశంలో మొదటిసారిగా మహిళలు నిర్వహించే పరిశుభ్రమైన వీధి ఆహార కేంద్రం- 'మౌలి'ని ముంబైలోని కాందివలిలో నిన్న కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ప్రారంభించారు. స్వయం సహాయక బృందాల మహిళలు నిర్వహించే ఈ కేంద్రం ప్రత్యేకతను చెబుతూ మంత్రి.... ఈ మహిళలు ఆహార భద్రత శిక్షణ , ధృవీకరణ కార్యక్రమం కింద శిక్షణ పొందారని , ఇప్పుడు పరిశుభ్రమైన, సురక్షితమైన, ఆరోగ్యకరమైన ఆహార వ్యాపారాలను నిర్వహించగల్గుతారని తెలియజేశారు. దీనివల్ల మహిళలకు జీవనోపాధిని అందించడమే కాకుండా , స్థానిక వ్యవస్థాపకతను కూడా బలోపేతం చేసిందని అన్నారు. ఈ కేంద్రం ఆహార భద్రత , మహిళా సాధికారత, సమాజ అభివృద్ధిల సమ్మేళనమని మంత్రి ఉద్ఘాటించారు.

**NSD**

**BERLIN - BHARAT PARADE**

79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా , జర్మనీ బెర్లిన్ లోని భారత రాయబార కార్యాలయం భారత్ పరేడ్ ను నిర్వహించింది. భారత్ పరేడ్- బ్రాండెన్‌బర్గ్ గేట్ నుంచి హంబోల్ట్ ఫోరంలోని సాంచి స్థూపం వరకు కవాతు నిర్వహించిందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ కార్యక్రమంలో దాదాపు వెయ్యి మంది ప్రవాస భారతీయులు పాల్గొని, దేశభక్తి గీతాలు, భారతీయ శాస్త్రీయ సంగీతం ఈ కవాతుకు తోడుగా నిలిచాయని , బెర్లిన్ నడిబొడ్డున ఐక్యత, పండుగ వాతావరణాన్ని సృష్టించాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. భారత్-జర్మనీ వ్యూహాత్మక భాగస్వామ్యానికి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ఈ యేడాది వేడుకలు ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయని జర్మనీలోని భారత రాయబారి అజిత్ గుప్తే తెలిపారు.

**NSD**

**IMD-WEATHER**

గోవా, మహారాష్ట్ర, గుజరాత్ లలో రాబోయే 7 రోజుల్లో భారీ నుంతి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ కేంద్రం హెచ్చరించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు చత్తీస్ గడ్, ఒడిస్సా, కర్ణాటక, గోవా, మధ్య మహారాష్ట్రలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ఈ రాష్ట్రాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. గుజరాత్, విదర్భ, మధ్యప్రదేశ్, మరఠ్వాడా, కేరళ, మాహే ల్లో కూడా అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

NSD

**CHINA FM VISIT**

చైనా విదేశాంగ మంత్రి, కమ్యూనిస్ట్ పార్టీ విధాన నిర్ణేతల సంఘం సభ్యుడు వాంగ్ యి ఈరోజు నుండి రెండు రోజుల పాటు  మన దేశంలో పర్యటిస్తారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఆహ్వానం మేరకు భారత్ ను సందర్శిస్తున్నారు. ఈ పర్యటన సందర్భంగా , చైనా విదేశాంగ మంత్రి, దోవల్‌తో భారత్-చైనా సరిహద్దు వివాదంపై 24వ రౌండ్ ప్రత్యేక ప్రతినిధుల చర్చలను నిర్వహిస్తారు. కాగా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ , చైనా విదేశాంగ మంత్రితో ద్వైపాక్షిక సమావేశం నిర్వహిస్తారు.

**NSD**

**TRUMP-ZELENSKIY MEET**

ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధానికి పరిష్కారం కోసం ఒత్తిడి పెరుగుతున్న క్రమంలో , ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ , అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఈరోజు సమావేశమవుతారు. ఈ కీలక సమావేశానికి జెలెన్స్కీతో పాటు , యూరోపియన్ అగ్ర

నాయకులు కూడా హాజరవుతారు. ఈ ప్రతినిధి బృందంలో UK ప్రధానమంత్రి-కీర్ స్టార్మర్, ఫ్రెంచ్ అధ్యక్షుడు-ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, జర్మన్ ఛాన్సలర్-ఫ్రెడరిక్ మెర్జ్, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు-ఉర్సులా వాన్ డెర్ లేయన్ , NATO సెక్రటరీ జనరల్-మార్క్ రూటే ఉన్నారు.

**NSD**

**SHUKLA MP-I 18.08.2025**

**NDA VP CANDIDATE**

Maharashtra Governor CP Radhakrishnan will be the NDA's candidate for the upcoming Vice Presidential Election. BJP national president and Union Minister JP Nadda announced this while addressing the media following BJP parliamentary board meeting at the party headquarters in New Delhi yesterday. Mr Nadda said that all NDA colleagues have supported the decision. He further said that BJP aims to coordinate with all parties to ensure the Vice Presidential election is held with consensus. Mr Nadda mentioned that over the past week NDA partners and opposition parties have been contacted regarding this.

**BYTE-JP NADDA**

Prime Minister Narendra Modi, Home Minister Amit Shah and Defence Minister Rajnath Singh along with other parliamentary board members attended the meeting. The Vice Presidential Election will be held on 9th of next month. The election has been necessitated due to the resignation of Jagdeep Dhankhar.

**CB/PALLAVI/0445**

**<><><>**

Meanwhile, Prime Minister Narendra Modi has welcomed the decision. In a social media post, Mr. Modi highlighted that in his long years in public life, Mr. Radhakrishnan has distinguished himself through his dedication, humility, and intellect. The Prime Minister further expressed confidence that Mr. Radhakrishnan will be an inspiring Vice President.

**<><><>**

The Prime Minister Narendra Modi made a strong push for 'Vocal for Local' and urged people to trust and buy products made in India. Mr Modi was speaking after inaugurating two major National Highway projects

worth around 11 thousand crore rupees in Delhi yesterday.

**[ S/B - PM - VOCAL FOR LOCAL - 23 SEC ]**

The Prime Minister stated that for his government, reform means the expansion of good governance. He said that next-generation GST reforms are set to bring double benefits for citizens across the country.

**<><><>**

The Election Commission said that all parties are equal before it as it does not discriminate among political parties. Briefing the media in New Delhi yesterday, Chief Election Commissioner Gyanesh Kumar said the Election Commission will never step back from its constitutional duty.

**[S/B- GYANESH KUMAR - CEC -EQUAL BEFORE EC -24 SECS ]**

Mr Kumar said some people allege double voting, but when asked for proof, no answer is given. He remarked that neither the Election Commission nor any voter is afraid of such false allegations.

**<><><>**

Chinese Foreign Minister and Member of the Politburo of the Communist Party of China Wang Yi will be on a two day visit to India beginning today. He is visiting India at the invitation of National Security Advisor Ajit Doval. During the visit, the Chinese Foreign Minister will hold the 24th round of the Special Representatives' Talks on the India-China boundary question with India's Special Representative Mr Doval.

**<><><>**

Top European leaders will join Ukrainian President Volodymyr Zelenskiy in Washington today for a crucial meeting with US President Donald Trump, as pressure mounts for a swift resolution to the ongoing war in Ukraine. The leaders are hoping to reinforce Zelenskiy's position and ensure that any proposed peace terms do not undermine Ukraine's sovereignty or long-term security.

**SANJIO EP-I 17.08.2025**

**PRADHAN-IIT DELHI**

Union Education Minister Dharmendra Pradhan today called upon students to achieving self-reliance for fulfilling the vision of 'Samridhh Bharat' by 2047. The Minister said this while interacting with the students and faculty of Indian Information Technology-IIT Delhi at its premises. Mr Pradhan laid stress on the need to ignite collective action for driving

national priorities. During the interaction, Mr Pradhan asked the students about their dreams, aspirations, areas of research, the technological challenges, and their perspectives on the challenges and opportunities. He also shared his views on enhancing capabilities and expanding the spirit of innovation. He assured them that the Government firmly supports the nation's innovators and researchers for shaping a brighter future for the coming generations and establishing India as a global hub of solutions. The Minister encouraged the students to bring forward their innovative ideas, work on their challenges and keep hustling until self-reliance is achieved in every sphere.

**<><>ADARSH/1906**

**SHUKLA MP-I 18.08.2025**

**IMD-WEATHER**

The India Meteorological Department has forecast heavy to very heavy rainfall over Goa, Maharashtra and Gujarat during the next 7 days. IMD has issued red colour warning for extremely heavy rainfall over Chhattisgarh, Odisha, Andhra Pradesh, Telangana, Karnataka, Konkan, Goa, and Madhya Maharashtra today. The Met department also said that heavy to very heavy rainfall is expected at isolated places over Gujarat, Vidarbha, Madhya Pradesh, Marathwada, Kerala and Mahe today.

The weather agency further said that thunderstorm accompanied with lightning and gusty winds will continue over Jammu and Kashmir, Bihar, Jharkhand, Odisha, West Bengal, Sikkim and Andaman and Nicobar Islands during next couple of days.

**VISHNU/ADITYA/0642**